# Programme on "BLOOD DONATION CAMP" on 31-03-2022

# ప్రాణాలు కాపాడే రక్తదానానికి విలువ ఇవ్వండి - ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ




మనిషి ఆపద సమయాలలో ఉపయోగపడే రక్త సేవలకు ప్రతి ఒక్కరూ విలువ ఇవ్వాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ తెలిపారు .గురువారం ద్రావిడ విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్ లో ఎన్ఎస్ఎస్ మొదటి యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మదనపల్లి జిల్లా ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ వారు, ముఖ్య అతిథులుగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ కులసచివులు డాక్టర్ ఏకే వేణుగోపాల్ రెడ్డి విచ్చేసారు ఈ రక్తదాన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపకులపతులు ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒక్కసారి తన రక్తాన్ని ఇతరులకు దానం చేయాలన్నారు రక్త దానం చేయడం వల్ల కొంత మంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులుకు ప్రత్యేకంగా అభినందనలు ఆయన తెలిపారు. .

అనంతరం ద్రావిడ విశ్వవిద్యాలయం కులసచివులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న రక్త దానం పేద ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత రెడ్ క్రాస్ సొసైటీ పై ఉందన్నారు ప్రతి ఒక్క విద్యార్థి రక్తదాన శిబిరంలో పాల్గొని తన రక్తాన్ని దానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు రక్తదాన కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వి కిరణ్ కుమార్ తనవంతు రక్తదానం చేశారు అలాగే బయోటెక్నాలజీ విభాగానికి చెందిన డాక్టర్ డి శ్రీప్రియ కూడా రక్త దానం చేశారు

వీరితోపాటు సుమారు 70 మంది విద్యార్థినీ విద్యార్థులు తమ రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ చిన్న రెడ్డయ్య తెలిపారుఎన్ ఎస్ ఎస్ మొదటి యూనిట్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన విద్యార్థినీ విద్యార్థులకు తగిన పోషకాలనుఅందించారు ఈ కార్యక్రమంలో వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎస్. చిన్న రెడ్డయ్య , డాక్టర్ వి.పలని, డాక్టర్. వి .గోపాల్, డాక్టర్ డి .శ్రీప్రియ, డాక్టర్ ఎం. సి. కేశవమూర్తి ,డాక్టర్ వి.మేరీ జ్యోతి, మదనపల్లి జిల్లా ప్రభుత్వ వైద్యశాల చెందిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, యమున సిబ్బంది ధనంజయ్, శ్రీరాములు, నరసింహులు, ఉమా శంకర్, శశి కుమార్, విజయలక్ష్మి, వివిధ కోర్సులకు సంబంధించిన మహిళా విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు












Wash Room


RRR
